# అభిప్రాయాలు - సలహాలు




ప్రముఖ కథకుడు శ్రీపతి గారి స్వపరిచయం బాగుంది. వారి కథలు 20 ఏళ్ళ క్రిందటా ఎంతో ఆసక్తిగా చదివేవాడిని. చాలా రోజుల తరువాత వారి గురించి తెలుసుకోవడం ఎంతో సంతోషంగా అనిపించింది.

చెలికాని బసవయ్య
హైదరాబాదు

శ్రీపతి గారి లాంటి అలనాటి ప్రసిద్ధ కథకుల్ని ఈ నాటి పాఠకులకి పరిచయం చేసిన సుజనరంజని కృషి మెచ్చుకోదగ్గది. ఆంధ్రదేశం నుంచీ వెలువడుతున్న ఏ వారపత్రికకీ తీసిపోని విధంగా అమెరికా నుంచీ సుజనరంజని చేస్తున్న సాహిత్య సేవకి అభినందనలు అందిస్తున్నాం.

ఎస్.వి.చంద్రలత
వెస్ట్ హేవెన్, కనెక్టికట్

శ్రీపతి గారు, పి.ఎస్.నారాయణా, కె.సభా..లాంటి ఎందరో మంచి కథా రచయితలగురించి ఈ తరం పాఠకులకి తెలియదు. ఎంతో ముందడుగు వేసి శ్రీపతి గారిని పరిచయం చేసిన మీ అభిరుచికి మా హర్షాన్ని వ్యక్తం చేస్తున్నాం.

ఆర్.రమణ మూర్తి,
టొరంటో, కెనడా

నవంబర్ నెల కథలు ఒక మోస్తరు గా ఉన్నాయి. పెద్దగా ఆకట్టుకోలేదు.

రాణీ సంయుక్త ఎల్.పి.
పసడినా, కాలిఫోర్నియా

నవంబర్ నెలలో రామా చంద్రమౌళి గారి కవిత వారి అన్ని కవితలలాగే మా హృదయాల్ని బలంగా తాకింది.

కె.ఎస్.వి.ప్రద్యుమ్న రావు ,
ట్రాయ్, మిచిగన్

డా.నాగభైరవ అప్పారావు గారి గురించి అక్కడక్కడా వెబ్ లో చదివాను. వారి గురించిన వివరాలు ఆసక్తిదాయకంగా వున్నాయి.

మనవాళ్ళు ప్రపంచమంతా విస్తరించి ఎలా స్థిరపడ్డారో 'విదేశాళ్ళో తొలిరోజులు' శీర్షిక చక్కగా తెలియచేస్తోంది.

రామవరపు సత్యానాయుడు, మారిషస్

పిల్లలమర్రి వారి చూపులుకలిసిన శుభవేళ విశేషాలు బావున్నాయి. వారికి చిన్నప్పటినుంచీ వున్న ఆత్మవిశ్వాసం , పట్టుదలే వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్ళి ఉంటాయి. ఆ దంపతులకి మా అభినందనలు.

గుర్రం లక్ష్మణరావు ,
గుంటూరు

సిరివెన్నెల గారి పాట ఎంతో ఉద్వేగంతో సాగింది. లోతైన తాత్విక చింతన, మామూలుగా కనిపించే విషయాలకే వారు ఇచ్చే అనితరసాధ్యమైన వివరణా అద్భుతం..!

ఆర్.పరిమళ , వాషింగ్టన్

జలంధర గారి విశ్లేషణలోని మీరా పాత్రని సృష్టించిన కృష్ణ గారు ఎవరు? రచయితా, రచయిత్రా? పూర్తిపేరు ఏమిటి? పేరు పెద్దగా విన్నట్లు లేదు, కానీ మీరా పాత్ర చిత్రణ గురించి చదివాక ఎవరో తెలుసుకోవాలని కుతూహలంగా వుంది..

తల్లావర్ఝుల సుందర శాయి,
వరంగల్

హిమబిందు గారు చర్చిస్తున్న అంశాలు విభిన్నంగా వుంటున్నాయి. సమస్యని వారు విశ్లేషించే తీరు సమర్థవంతంగా వుంటోంది.

ఇంతకీ ప్రజాకళ సంపాదక వర్గంలోని హిమబిందు గారు, ఈ శీర్షిక నిర్వహిస్తున్న హిమబిందుగారు ఒక్కరేనా?

వెన్నెలకంటి వీణాధరి ,
బాల్టిమోర్

